సాలెగూడు

సోమా చంద్రావళి

వాను పెళ్ళి పందిట్లోనుండి బయటకు వచ్చేశాడు. పెళ్ళి చూడాలనే వుద్దేశ్యంతో రాలేదతను. సుజాత శ్రీమతి కాకమునుపే, కుమారిగా ఓసారి చూద్దామనే కోరికతో వచ్చాడు. పెళ్ళికొడుకు తాళిబొట్టు కడుతుండగా బయటికి కదిలాడు.

తల వంచుకుని కూర్చున్న సుజాత ముఖంలో ఏ భావమూ కనిపించలేదు, వాసుకి. ఆనందమూ లేదు. విషాదమూ లేదు. నిర్వికారంగా కూర్చుంది; జరిగేది తనకేమీ పట్టనట్లు.

సుజాతను పెళ్ళిచేసుకోవాలని, ఆనందకరమైన జీవితం గడపాలని ఎన్ని కలలు కన్నాడు తను! సినిమాలో విలన్ లాగా తమ ప్రేమకు అడ్డుపడనూ లేదు, ఆ పిల్లను చేసుకుంటే నీకు ఆస్తిలో చిల్లిగవ్వరాదూ అని తన తండ్రి గర్జిం

చనూ లేదు. - అసలు తమకు ఆ స్తోంటూ వుంటే కద, రావడానికి. అటు సుజాత తల్లిదండ్రులకీ ఎటువంటి అభ్యంతరమూ లేదు.

వాసుకి హఠాత్తుగా తను చదువుకునే రోజుల్లోకి వెళ్ళిపోవాలనిపించింది. ఎంత బాగా వుండేవి ఆ రోజులు! భవిష్యత్తు ఇంత భయంకరంగా, నిరాశాపూరితంగా వుంటుందని అప్పుడు తను ఎరగడు! బి. కామ్. మూడేళ్ళూ సుజాతతో మాట్లాడుతూ, తిరుగుతూనే గడిపేశాడు. ఇద్దరి కులాలూ ఒకటే! ఎక్కడో బీరకాయ పీచు చుట్టరికం వుండటంతో ఇరుపక్షాలూ అభ్యంతరం పెట్టలేదు. వాసుకంటే మంచి భర్తను తేగలనా అనుకున్నాడు, సాధారణ మధ్యతరగతి కుటుంబీకుడయిన సుజాత వాళ్ళ నాన్న! వీడికి వుద్యోగం వస్తే ఏదో కొంత కట్నం ఈయకపోరులే అనుకున్నారు వాసు తలిదండ్రులు!

ఒకటా, రెండా నాలుగు సంవత్సరాలు గడిచాయి. రోజురోజుకీ నిస్పృహ పెరిగిపోయింది వాసులో. ఉద్యోగం ఏదీ రాకపోవటంతో, టెంపరరీ ఉద్యోగాలు కొన్నాళ్ళు చేశాడు కానీ లాభంలేకపోయింది. సుజాత చెల్లెలు ఎదుగుతూ వచ్చేసరికి, సుజాత తలిదండ్రులు భయపడ్డారు. సుజాత పెళ్ళికి త్వరపడ్డారు. ఈ స్థితిలో వాసుని పోషించడమే ఎక్కువనీ, వాసుకి ఉద్యోగం రానిదే పెళ్ళి చేయననీ ఖచ్చితంగా చెప్పాడు వాసు తండ్రి. ఉద్యోగం లేనివాడికి పిల్లనివ్వడానికి జంకారు సుజాత తండ్రి! కూతుర్నీ, అల్లుడినీ పోషించే స్థితిలో ఆయనా లేడు.

ఫలితంగా సుజాత పెళ్ళి ఓ పశువుల డాక్టరుతో నిశ్చయమయింది.

డబ్బులేనివాడి ప్రేమ ఎందుకు కొరగాదన్న సత్యం తెలిసివచ్చింది వాసుకు.

పశువుల డాక్టరు!

వాసు నిర్వికారంగా నవ్వుకున్నాడు.

తను చదువుకునే రోజుల్లో పశువుల డాక్టరంటే ఎంత చులకన చేసేవారు. అదీ ఓ చదువేనా అనుకునేవాళ్ళు!

ఇప్పుడు చదివేదీ, ఉద్యోగం ఏదీ అన్న ప్రసక్తి రావడం లేదు. ఎంత సంపాదిస్తున్నాడు? పెళ్ళాన్ని పోషించగలడా అన్న ప్రశ్న మాత్రం వస్తోంది.

తనెలాగూ ఈ వలయం లాంటి సామాజిక వ్యవస్థనుండి బయటపడలేడు. కనీసం సుజాతయినా సుఖంగా వుండనీ....మనస్ఫూర్తిగా అనుకున్నాడు వాసు.

* * *

వాసు కాళ్ళీడ్చుకుంటూ యింటికి వచ్చేసరికి మధ్యాహ్నం ఒంటిగంటయింది. వసారాలో వున్న అతని తల్లి అక్కసుగా అడిగింది.

"సుజాత పెళ్ళికి వెళ్ళావుటరా నువ్వు?"

పరధ్యానంగా ఉన్న వాసు 'ఊఁ' కొట్టాడు అన్యమనస్కంగా.

"సిగ్గులేదట్రా నీకు? నీకిస్తామన్న పిల్లకి పెళ్ళవుతుంటే ఎలా వెళ్ళబుద్ధయిందిరా"

ఉలిక్కిపడ్డాడు వాసు, తల్లి గొంతు గట్టిగా వినపడేసరికి.

"లేదమ్మా! లేదు. పెళ్ళికి వెళ్ళలేదు!" అన్యమనస్కంగా గదిలోకి వచ్చి మంచంమీద వాలిపోయాడు.

వాసు వదిన వచ్చి భోజనానికిరమ్మని పిలిచింది. ఆమెతో పాటు ఆమె పిల్లలు ముగ్గురూ, రెండో అక్క పిల్లలిద్దరూ వచ్చారు. బిలబిలమంటూ వీళ్ళెప్పుడు వచ్చారు?" అక్క పిల్లల్ని చూస్తూ అన్నాడు వాసు.

"అక్కయ్య వచ్చిందా?"

"అవును! మూడోకాన్పుకి వచ్చింది. ఈ సారి ఆపరేషన్ చేయించుకుంటుంది కాబోలు!"

ఆవిడ సగమే మాట్లాడినా మిగిలిన సగం అర్థమయింది వాసుకి. ఖర్చు భరించవలసింది మేమేగా. అందరికేం పట్టిందీ అన్న బాధవుంది ఆవిడ కంఠంలో.

నిజమే! అన్నయ్య ఎల్డీసీ! తండ్రికి పెన్షన్ తప్ప మరేం లేదు. ఎవరు మాత్రం సాలెగూడు లాంటి ఈ ఆర్థిక వ్యవస్థ నుండి తప్పించుకోగలరు?

ఆకలి లేదని చెప్పి వదినని పంపించివేశాడు వాసు. ఆవిడ అట్టే బ్రతిమిలాడలేదు. ఎంతోసేపు తర్వాత నిద్ర పట్టిన వాసుకి తను పెద్ద వలయంలో చిక్కుకుపోయినట్లు కల వచ్చింది.

* * *

మూడు నెలలు తిరగకుండా వాసు పెళ్ళి జరిగిపోయింది. సుజాతకు పెళ్ళి జరగటంతో, ఉక్రోషంతో మండిపోయిన వాసు తల్లి, వాసు పెళ్ళి జరిగేవరకూ నిద్రపోలేదు. వాసు నిస్పృహాయంగా తల ఊపటం తప్ప ఏమీ చేయలేకపోయాడు.

తను ఇప్పుడు అశక్తుడు! నోరు మెదపటానికే వీలులేదు. వాళ్ళ చేతిలో కీలుబొమ్మ! వాళ్ళు ఎలా చెబితే అలా వినవలసిందే!

వాసు వివాహం చేసుకున్న పిల్ల అనంతలక్ష్మి తలిదండ్రులకు ఒక్కతే కూతురు. వాళ్ళు పదివేలు కట్నం యిచ్చింది చాలక ఆస్తంతా కూతురుదే అని ప్రకటించారు. అంతకంటే మంచి సంబంధం వాళ్ళకు రాలేదని కాదు! ఉద్యోగం లేని వాసును ఇల్లరికం ఉంచుకోవాలని వారి ఎత్తుగడ!

వాసు కట్నం పదివేలూ ఏమయిపోయిందో వాసుకు తెలియదు. తండ్రి అప్పులే తీర్చుకున్నాడో, ఇంటిల్లిపాదీ బట్టలే కుట్టించుకున్నారో, పెళ్ళికూతురికి నగలే పెట్టారో, పెళ్ళి ఖర్చులకే చాలలేదో అతను ఎరుగడు! అతనికి మిగిలిం

ఎవరికి యిచ్చారో నాకు తెలీదు. ఇచ్చిన వాళ్ళను అడిగి తెలుసుకోండి! మా టి మాటికీ పదివేల సంగతి ఎత్తితేమాత్రం మర్యాద దక్కదు" కోపంగా అన్నాడు.

"కట్నం సంగతి వదిలేయ్! నువ్వు యిల్లరికం వుంటానంటేనే కదా, నీకు నా కూతుర్నిచ్చి పెళ్ళిచేసింది! ఇప్పుడిలా అర్థంతరంగా వెళ్ళిపోతానంటే ఎట్లా ?" నిలదీశాడు భూషయ్య.

"ఇల్లరికం వుండమని మీరు నన్ను పెళ్ళికి ముందు ఎప్పుడడిగారు ?" వాసుకి సహనం పోతోంది.

"నిన్నడగకపోతే మాత్రం! మీ నాయనకి చెప్పలేదా ?"

"వెళ్ళి ఆయన్నే అడగండి! నాకు తెలియదు."

నిర్లక్ష్యంగా అనేసి వాసు లోపలికి వెళ్ళిపోయాడు. వాసు అత్తగారు ఎదు రయింది.

"మా పిల్లని వదిలేసి మేమెలా వుండేది, నాయనా ?" అని దీర్ఘంతీసింది.

"వుండలేకపోతే మీరూ వచ్చి మీ కూతిరి దగ్గరే వుండండి !"

"ఇది మరీ బాగుంది. మా ఆస్తులూ, యిల్లూ వదిలేసి అల్లుడిదగ్గర బతికేఖర్మ మాకేం పట్టిందీ ?" ఆవిడ గొణిగింది సన్నగా.

వాసుకు ఒళ్ళు మండిపోయింది. విసురుగా ఏదో అనబోయి, తమాయించు కుని భార్య దగ్గరకు వెళ్ళాడు.

"నాకు వుద్యోగం వచ్చింది. వెళ్ళా వనుకుంటాను. నా వెంట వస్తావా ?"

"నేవస్తే మా అమ్మా, నాన్న ఎట్లా?" అమాయకంగా అడిగింది అనంత.

మారుమాట్లాడకుండా వెళ్ళిపోయాడు వాసు. వెంటనే వూరికెళ్ళి వుద్యోగంలో జాయిన్ అయిపోయాడు.

నెల తరువాత తండ్రి వుత్తరం వ్రాస్తే వెళ్ళాడు వాసు.

"ఏమిట్రా యిదీ?" అన్నాడు తండ్రి, వాసు వెళ్ళగానే.

"ఏం చేశాను ?" వాసు ఆశ్చర్య పోయాడు.

"నువ్వు యిప్పుడు ఈ వుద్యోగం చేయకపోతే ఏం ?"

వాసుకు కోపం వచ్చింది.

"ఉద్యోగం చేస్తే ఇపుడు వచ్చిన నష్టం ఏమిటి !"

"మీ మామ వచ్చి నా మీద ఎగిరి పడ్డాడు. వాళ్ళకున్న పొలాలూ, ఆస్తులూ చూసుకుంటూ అక్కడే వుండొచ్చు కదా ! లేనివాళ్ళయితే యిబ్బందిపడాలి కానీ, నీకేం తక్కువ !"

"ఒకప్పుడు ఈవుద్యోగం రాకపోయి నందుకే ఎంతో యిబ్బందిపడ్డాను. వదాక వదులుకోమంటారేమిటీ ? అయినా ఇల్లరికం వెడతానని నేను చెప్పలేదే ? వాసు కోపాన్ని అతి ప్రయత్నంమీద అదిమిపెట్టుకున్నాడు.

"చెప్పకపోతే మాత్రం, ఆ మాత్రం గ్రహించుకోలేవా ? ఉద్యోగం లేనివాడికి

ఒక్కగానొక్క కూతురిని ఎందుకిస్తున్నారనుకున్నావు! కూతురు కళ్ళెదుట ఎల్లకాలం వుండాలనే వాళ్ళ పెళ్ళి చేశారు!" కోపం వచ్చింది వాసు తండ్రికి.

"కళ్ళెదుటే కూతురు వుండాలనుకుంటే అలాగే వుంచుకోమనండి! ఎవరు వొద్దన్నారు? నా కసలు ఈ పెళ్ళి చేయమని నేనడగలేదు. వద్దు మొర్రో అని ఎంత మొత్తుకున్నా, అసలు వినిపించుకున్నారా?" అక్కసంతా వెళ్ళగక్కాడు వాసు.

కోపం రెట్టింపైంది వాసు తండ్రికి.

"అవున్రా! ఎద్దుల్లా వున్న పిల్లల్ని ఎంతకాలం సాకను? ఇప్పుడు ఈ బోడి వుద్యోగం వచ్చిందని మహా విర్రవీగుతున్నావ్ కానీ, రాకపోతే అక్కడే పడి వుండేవాడివి కదా! నీ మంచి కోరే ఈ పెళ్ళిచేశాను, తెలుసా?"

వాసు వినిపించుకోలేదు. మొండిగా వూరికి వెళ్ళిపోవడానికి ప్రయాణమయాడు. తల్లి బ్రతిమిలాడింది, ఒక్కసారి అత్తవారింటికి వెళ్ళమని.

"మొగుడే కావలిస్తే ఆవిడే వస్తుంది. నీకు తెలీదులేమ్మా!" అన్నాడు నిర్లక్ష్యంగా.

"వెళ్ళనీలేవే! ఆ జీతం చాలక ఇబ్బందిపడినపుడు వాడే కాళ్ళబేరానికి వసాడు." అన్నాడు తండ్రి!

వాసు వెళ్ళిపోయాడు. మరో మూడు నెలలు గడిచాయి. వాసుకి తన జీతంలో గడవటం ఎంతో ఇబ్బందిగా వున్నా బాధపడలేదు. ఒకరి క్రింద బానిసగా తను బ్రతకటం లేదు. అదే అతనికి తృప్తినిస్తోంది.

వాసు ఈ సారి యింటికి వెళ్ళినపుడు తల్లి అతనికి ఓవార్త చెప్పింది. అనంతలక్ష్మికి ఐదో నెల అట!

వాసుకీ వార్త పెద్ద ఆనందాన్ని కలిగించ లేదు. అనంత కడుపున మరో భూషయ్య పుడతాడు కాబోలు ననుకున్నాడు.

ఈ సారి తల్లి బలవంతంమీద అత్తవారింటికి వెళ్ళక తప్పలే దతనికి. వెళ్ళగానే అల్లుడి మర్యాదలు బాగానే జరిగాయి.

భోజనాలయినాక మామగారగారు_

"అయితే వుద్యోగం వదులుకుని వచ్చినట్టేనా?"

వాసు కెందుకో నవ్వొచ్చింది.

ఒకప్పుడు ఈ వుదోగ్యం అనే పదం తన్నెంత బాధించింది? అది ఎప్పుడు వస్తుందా అని కలవరించాడు. ఈ వుద్యోగమే కొన్నాళ్ళ ముందు వచ్చినట్లయితే సుజాత తన భార్య అయేది! అప్పుడు ఉద్యోగంరానందుకు చింతించిన వారంతా ఇప్పుడు తనను ఉద్యోగం వదులుకోమంటున్నారు. విధిలీల అంటే యిదేనేమో!

తిరిగి ప్రశ్నించాడు వాసు మామగారైన భూషయ్య.

"లేదండీ! వుద్యోగం ఎందుకు

వదులుకుంటాను? ఊరికే చూసిపోదామని వచ్చాను!" ఆయన ప్రశ్నకు సాధ్యమయినంత క్లుప్తంగా జవాబు చెప్పాడు వాసు.

మండిపడ్డాడు భూషయ్య.

"మా అమ్మాయిని నీతో పంపమని అడగడానికొచ్చావా? నేను పంపడం దాన్ని కూడులేకుండా చంపడానికా, నీ మూడొందల జీతంలో.... పైగా అది వట్టి మనిషి కూడా కాదు. పోనీ నీ పదివేల కట్నం వుందా అంటే అదీ లేదు. పది వేలు తెచ్చి నా కూతురి పేరిట బ్యాంకులో వెయ్యి! అప్పుడు పంపుతాను నా కూతుర్ని!

వాసు సరాసరి అనంత దగ్గరికి నడిచాడు.

"ఏం అనంతా! నాతో వస్తావా?" సాధ్యమయినంత సౌమ్యంగా అడిగాడు.

"మా నాన్న పంపనంటున్నాడు. ఏం చేయను?"

"ఆయనెవరు మధ్యలో పంపకపోవడానికి! నువ్వు వస్తానంటే తీసుకుపోతాను. ఏం మరి, నాతో వస్తావా చెప్పు!" లాలనగా అడిగాడు.

"మీ మూడు వందల జీతమేం సరిపోతుంది మనకు? మీ కిచ్చిన కట్నం మీవాళ్ళు తినేశారటగా!"

"అదంతా నీ కనవసరం! నాతో వస్తావా, రావా? ముందు ఈ మాట చెప్పు!" వాసు కంఠం కోపంగా మారింది.

"మీరే వుద్యోగం వదులుకుని యిక్కడకు రాగూడదూ?"

వాసు వెంటనే తనని తాను తిట్టుకున్నాడు. ఇక్కడికి రావటం ఎంత బుద్ధితక్కువ? వాసు వెళ్ళిపోతుంటే భూషయ్య గొణగసాగాడు. ఆస్తంతా పుట్టబోయే పిల్లపేరిట వ్రాసేస్తాననీ, చస్తే తన కూతుర్ని పంపననీ అనసాగాడు.

వాసు తిరిగి వూరుకి వెళ్ళిపోయాడు, కబురు తల్లికి చెప్పిపోదామని. ఇంట్లో ఎవరూ ఏమీ అడగలేదు.

అన్నం పెడుతూ చెప్పింది వాసుతల్లి.

"సుజాత మూడు నెలలనుండీ యిక్కడే వుంటోందిరా!"

ముద్ద నోట్లో పెట్టుకోబోయినవాడల్లా ఆగిపోయాడు వాసు.

"ఏం" అన్నాడు ఆశ్చర్యంగా.

"ఏమో మరి! మొగుడొదిలేశాడని అంటున్నారు. ఇదివరకే అత నెవర్నో ఉంచుకున్నాట్ట. వాళ్ళమ్మ రోజూ నిన్ను తలచుకుని ఏడుస్తోందిట! తెగించి నీకిచ్చినా బాగుండేదని. మేము చేసినా బాగుండేది. నీ కాపురం కుదుటబడేది!" అంది ఆవిడ నిట్టూర్చి.

వాసుకి మరి ముద్ద మింగుడుపడలేదు. సాయంత్రం గుళ్ళో కలవమని అన్న కూతురిద్వారా సుజాతకు కబురు పంపించాడు.

సాయంకాలం సుజాతకోసం గుళ్ళో

ఎదురుచూడసాగాడు వాసు. సుజాత కొంచెం ఆలస్యంగా వచ్చింది. ఓ మూలగా కూర్చున్నాక అడిగాడు వాసు.

"నేను విన్నది నిజమేనా సుజా!"

"ఏమిటి?"

"అదే మీ ఆయన...." పూర్తిచేయ లేదు వాసు.

"నగం నిజం!" అంది సుజాత తలవంచుకుని.

"అంటే...." ప్రశ్నార్థకంగా చూశాడు వాసు.

"పెళ్ళినాటికి ఆయన వయసు ముప్పై రెండు. అంతకు మునుపే ఒకావిడతో పరిచయంవుంది. ఆవిడకి ఇద్దరు పిల్లలు రిజిష్టర్ మ్యారేజి చేసుకున్నాడను కుంటాను. అంతాకలిసే వుండమన్నాడు. నేను యిమడలేకపోయాను. వచ్చేశాను." క్లుప్తంగా చెప్పింది సుజాత.

వాసు ఏమీ మాట్లాడలేదు. తిరిగి సుజాతే మాట్లాడింది.

"అమ్మా, నాన్నా చాలా బాధపడు తున్నారు వాసూ! కొన్నాళ్ళు ఆగి నీకే యిచ్చివుంటే బాగుండేది అనుకుంటు న్నారు."

"మా అమ్మా అదే అంటోంది. ముందుగా మీరు అడిగినప్పుడే నిన్ను చేసుకునివుంటే బాగుండేదని," నిట్టూ ర్చాడు వాసు.

"అదేం? నీకేం తక్కువయింది? ఒక్కగానొక్క కూతురు. బోలెడంత ఆస్తి!" ఆశ్చర్యపడింది సుజాత.

సుజాతమాట మధ్యలోనే అడ్డుకుని, తన కథ వివరించాడు. అంతా విని నిట్టూర్చింది సుజాత.

"పోనీ వుద్యోగం వదిలేయ గూడదూ!"

"నీకు తెలీదు సుజా! ధన మదంతో కళ్ళు కప్పుకుపోయిన వాళ్ళమధ్య నేను మసలలేను. ఈ వుద్యోగం ముందే దొరికివుంటే నేను నిన్ను చేసుకునే వాడిని. ఇప్పుడు నా భార్య నా దగ్గరికి రాకపోవడానికి ఈ వుద్యోగమే అడ్డు వస్తోంది. ఎంత చిత్రమో చూశావా?" నవ్వాడు వాసు.

సుజాత మాట్లాడలేదు. తదేకంగా గుడిగోపురంవైపు చూస్తోంది. వాసూ అటే చూడసాగాడు.

ఇద్దరి మనసుల్లోనూ ఒకటే భావన!

ఇరువైపుల పెద్దలు పూనుకుని వుంటే తమ జీవితాలు చాలా బాగుండేవి. సాలెగూడులాంటి ఈ సామాజిక వ్యవస్థకి తాము బలైపోయారు.

తన భర్త ఎప్పటికైనా తనను ఆద రించకపోతాడా అని సుజాత ఆలోచి స్తోంది. అనంత ఎప్పటికైనా మారగలిగి తనదగ్గరికి వస్తుందా అనీ వాసు ఊహి స్తున్నాడు. ఇద్దరిలోనూ నమ్మకం వుంది. ఆ నమ్మకం వారిని భవిష్యత్‌లో నడి పిస్తుంది.

———